రాష్ట్రంలో ఏ డిపోనుండైనా సరుకులు తీసుకోవచ్చు

లబ్ధిదారులకు అందుబాటులో నిత్యావసర సరుకులు
శ్రీకాకుళం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కలమట

విశాలాంధ్ర-కొత్తూరు : కొత్తూరు మండలం మాతల గ్రామంలో ఉన్న రేషన్ షాప్ డిపో-2 నందు లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు పంపిణీని శ్రీకాకుళం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణ మూర్తి ప్రారంభించారు ఇకపై 1 నుండి 15వ తేదీవరకు రేషన్ షాపుల్లో ఉదయం 8 నుండి 12 వరకు సాయంత్రం 4 నుంచి 8 వరకు నిత్యావసరాలు అందిస్తారని రాష్ట్రంలో ఏ రేషన్ షాప్ నుంచి అయినా రేషన్ బియ్యం మరియు నిత్యవసర సరుకులు తీసుకునే విధంగా వెసులుబాటు కల్పించడం జరిగిందని తెలపారు.

ప్లాస్టిక్ కవర్లకు బదులు జ్యూట్ లేదా క్లాత్ బ్యాగ్‌లు వాడండి

రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి/కోటబొమ్మాళి : ప్లాస్టిక్ సంచులకు గుడ్‌బై చెప్పండని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం వెల్లడించారు. ప్లాస్టిక్ కవర్లకు బదులు జ్యూట్ లేదా క్లాత్ బ్యాగ్‌లు వాడాలని మంత్రి పిలుపునిచ్చారు. జూన్ 5వ తేదిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వలన క్యాన్సర్ వంటి రోగాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయన్నారు. క్లాత్ బ్యాగ్‌లను కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ప్లాస్టిక్ కాలుష్యం నుంచి మన శ్రీకాకుళంను సంపూర్తిగా విముక్తి కలిగిద్దామని, ప్లాస్టిక్ బయో డిగ్రేడబుల్ కాదని, ప్రకృతిని నాశనం చేస్తుందన్నారు. పశువులు, పక్షులు, జలచరాలు, మన ఆరోగ్యానికి, ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు హాని కలిగిస్తాయన్నారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకకుండా అవరోధన కలిగిస్తుందని, ప్లాస్టిక్ బ్యాగ్‌లు ఉన్నచోట మొక్కలు మొలకెత్తవని చెప్పారు. భూసారం దెబ్బతింటుందని, భవిష్యత్తు తరాల కోసం ఇవాళే నిర్ణయం తీసుకోవాలన్నారు.

అర్జీలు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : పెండింగ్‌లో ఉన్న అర్జీలు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తహసీల్దార్లు వద్ద వివిధ సర్టిఫికెట్లు పెండింగులో ఉన్నాయని, పెండింగ్‌కు గల కారణాలు తెలియజేయాలన్నారు. సర్టిఫికేట్లు జారీ చేయనందు వలన విద్యార్థులు ఇబ్బందులు పడతారని, సత్వరమే సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆదేశించారు. రైస్ కార్డులు పెండింగులో ఉన్నాయని సంబంధించిన తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మేరేజ్ సర్టిఫికేట్లు సచివాలయాలలో పెండింగ్‌లో ఉన్నాయని ఎంపిడిఓలు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగులో ఉన్న అర్జీలపై తగు చర్యలు తీసుకోవాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో ఆయన అర్జీలు స్వీకరించారు. 87 అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి.శ్రీధర్‌రాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో సత్తాచాటిన విద్యార్థులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : జేఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం, బోరుభద్ర గ్రామానికి చెందిన మణిపాత్రుని వినయ్ కుమార్ సత్తా చాటారు. సోమవారం విడుదలైన ఫలితాలలో వినయ్ కుమార్ కు 9920 ర్యాంక్ లభించింది. ఈ డబ్ల్యూఎస్‌లో 1224 ర్యాంక్ సాధించారు. ఈ విద్యార్థి విశాఖపట్నంలో గల నారాయణ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివారు. ఈవిద్యార్థి తండ్రి మణిపాత్రుని శ్రీనివాస్ ఓ దినపత్రికలో జర్నలిస్టుగా కొనసాగుతున్నారు. విద్యార్థి తల్లి సునీత గృహిణి. విద్యార్థి తాత మణిపాత్రుని నరసింహమూర్తి తీరప్రాంత గ్రామాలలో ప్రజా సేవ చేస్తూ, ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారు. హెడ్ మాస్టారుగా పనిచేసిన మణిపాత్రుని నరసింహమూర్తి అప్పట్లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చేతులమీదుగా అందుకున్నారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి కుటుంబానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తానని జేఈఈ ర్యాంకర్ మడిపాత్రుని వినయ్ కుమార్ తెలిపారు.

మందస: మండలం దున్నూరు పంచాయితీ మొగలిపాడు గ్రామం నూకల రోహిత్ జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో ఓ బి సి కేటగిరిలో 1627 ర్యాంక్ సాధించారు. తండ్రి నూకల హేమ సుందర్ వృత్తి రీత్యా కాశీబుగ్గలో ఫోటో స్టూడియో నిర్వహిస్తున్నారు .తల్లి విజయలక్ష్మి గృహిణి.గ్రామీణ ప్రాంతంలో చదివే విద్యార్థులకు సరైన శిక్షణ ఇచ్చినట్లయితే ఇలాంటి మరిన్ని ఫలితాలు సాధించవచ్చు అని ఏపీఎస్టీవో అధ్యక్షులు బోనెల గోపాల్ తెలియజేశారు. రోహిత్‌ను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

పలాస: మండలం రెంటికోట గ్రామానికి సాయి అనిధ్ జేఈఈ ఫలితాలలో ఓబీసీ కేటగిరిలో 1110 ర్యాంక్ సాధించాడు. అఖిల భారత స్థాయిలో 5622 ర్యాంక్ రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సాయి తండ్రి కుసిరెడ్డి గంగాధర్ రావు రైల్వే పైలెట్ కాగా తల్లి మమత రెడ్డి ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు.

ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్, కాలేజీల గుర్తింపు రద్దు చేయండి

- యునైటెడ్ నేషన్స్ ఎగైనెస్ట్ కరప్షన్ నేషనల్ అంబాసిడర్ నాయుడు గారి రాజశేఖర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: శ్రీకాకుళం జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు కళాశాలల వేసవి సెలవుల్లో అదనపు తరగతులు పేరుతో తరగతుల నిర్వహిస్తున్న స్కూల్స్ కాలేజీలపై డిఇఓ, ఆర్ఐఓ లు తక్షణమే చర్యలు తీసుకోవాలని యునైటెడ్ నేషన్స్ ఎగైనెస్ట్ కరప్షన్ నేషనల్ అంబాసిడర్ నాయుడు గారి రాజశేఖర్ కోరారు. సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వేసవి సెలవుల్లో అదనపు తరగతుల పేరుతో తరగతులు నిర్వహించిన కార్పొరేట్ కాలేజీలు, పాఠశాలలపై చర్యలు చేపట్టి గుర్తింపును రద్దు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహించడం, సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం దీనికి కారణమని ఆరోపించారు. ఇప్పటికైనా చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని కోరారు.

వ్యవసాయ యంత్రాలు పరిశీలన

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలం జంట గ్రామాలు జింకిభద్ర, బెంకిలిలలో ముఖ్యంగా ఉద్యాన పంటలకు విరివిగా వాడుతున్న పలుకుతీత యంత్రాలు, పవర్ లీడర్ పని తీరును వ్యవసాయ యాంత్రీకరణ నిపుణులు, జిల్లా ఆగ్రోస్ సంస్థ మేనేజర్ హనుమంతు కూర్మారావు పరిశీలించారు. అధిక సాంద్రతలో ఉద్యాన పంటలు సాగు చేస్తున్న జంట గ్రామాల్లో కూరగాయల పంటల్లో కలుపు నివారణకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు పవర్ విడర్స్ ఎంతగానో అవసరమని ఇటీవల కాలంలో కూలీల కొరత అధిగమించేందుకు అనుకూలంగా ఉండే యంత్రాల వాడకం అనివార్యమని అభిప్రాయపడ్డారు. ఐతే యంత్రాల తయారీదారులు కొనుగోలు అనంతరం సేవల విషయంలో సమస్యలు ఉన్నాయని రైతులు విన్నవించగా గ్రామాల్లో లభ్యత ఉన్న యంత్రాల వివరాలు తక్కువ సమయంలోనే తయారుదారు మోడల్ వారీగా సేకరించి మరమ్మత్తు సేవలకు సహకరించే ప్రయత్నం చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు జె.మౌనిక పాల్గొన్నారు.

మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయం

-సంస్థ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే కూన రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: పేదలకు సేవ చేసేందుకు మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో గేటు ప్రాంతంలో చిట్టమ్మ క్వార్టర్స్‌లో ఉన్న మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ 9వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ చేసేందుకు సేవా సంస్థలు ముందుకు రావా లని పిలుపునిచ్చారు. సమాజంలో సేవాగుణం ఎంతో గొప్ప దని, సేవ చేసేందుకు విమలమ్మ సేవా సంస్థ ముందుకు వచ్చి 9 సంవత్సరాలుగా నిరంతరం తమ సేవ లను కొన సాగిస్తుందన్నారు. సేవా సంస్థ ఏర్పాటు చేసినప్పటి నుంచి పేదలకు వస్త్ర దానాలు, మెరిట్ స్కాలర్ షిప్పులు, ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి పేదలకు అండగా నిలుస్తుందన్నారు. కరో నా సమయంలో తమ సేవలను అందజేసి ఎంతో మందిని ఆదుకున్నారని తెలియజేశారు. ప్రతి ఏడాది వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తుందన్నారు. ఇలాంటి సేవా కార్యక్ర మాలు మునుముందు చేపట్టి అందరి మన్ననలు పొందాలని తెలియజేశారు. సమాజ సేవ ఎంతో గొప్పదని, ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వార్షికోత్సవ సందర్భంగా 30 మంది మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్‌లను అందజేశారు. సంస్థ అధ్యక్షులు మెండ శ్రీనివాసరావు, సెక్రెటరీ శంకర్ ప్రసాద్, పాస్టర్లు శ్యామ్, జార్జ్, ముల్లర్, పాల్, కృపారావు మాస్టర్, అశోక్ వివిధ సంస్థల ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలుచేయాలి

- సిపిఐ నాయకులు డిమాండ్ - మండల కార్యాలయాల్లో ధర్నాలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రభుత్వ హామీలలో భాగంగా ఇళ్ల స్థలాలు, సూపర్ 6 పథకాలు అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిక్కాల గోవిందరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బొత్స సంతోష్‌లు డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నిరసనల్లో భాగంగా సోమవారం శ్రీకాకుళం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మహా కూటమి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఇల్లు లేని వారికి గ్రామాల్లో 3సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇవ్వాలని, గృహ నిర్మానానికి 5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సూపర్ 6పథకాలు అమలు చేయాలని కోరారు. ఈపాటికే ప్రభుత్వం వద్దగల అర్జీలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పేదల పక్షాన సిపిఐ నిరంతరం పోరాడుతూనే ఉంటుందన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ రావు కు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి : కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన సూపర్ సిక్స్

హామీలను వెంటనే అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్ పిఎస్) జిల్లా అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి యథ్ల గోపి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న డివిజన్ కార్యాలయం వద్ద డిహెచ్ పిఎస్ నాయకులతో ధర్నాని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదవారందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, పట్టణ ప్రాంత వాసులకు రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంత వాసులకు మూడు సెంట్లు చొప్పున ఇల్లు స్థలాలు కేటాయించి ఇవ్వాలని అన్నారు. అలాగే ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని, అలాగే ప్రజలకు చెప్పిన హామీలను నెరవేర్చాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తరపున డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.పథకాలు అమలు చేయాలంటూ నినాదాలు తీశారు. అనంతరం ఆర్డిఓకి కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిన్నారావు, ఉపాధ్యక్షురాలు బందాపు వాణిపు. సహాయ కార్యదర్శి పసుపురెడ్డి భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు టి ధర్మారావు, సహాయ కార్యదర్శి బామ్మర్ది వేణుగోపాల్, టెక్కలి డివిజన్ అధ్యక్షులు యథ్ల అప్పన్న, మంజు, మీనా, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

ఎల్.ఎన్.పేట : భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పిలుపులో భాగంగా అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని, ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని, ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం, రాష్ట్ర

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చెయ్యాలని సిపిఐ సీనియర్ నాయకులు చాపర సుందర్ లాల్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కార్యాలయం దగ్గర నిరసన తెలిపి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పేదల సొంతింటి కల నెరవేర లేదని, కూలి నాలి చేసుకుంటున్న పేద ప్రజలు బాడుగ ఇళ్లకు అద్దె కట్టలేక పిల్లల చదువులు ఫీజులు, జీవనాధారానికి కావలసినంత ఆదాయం లేక చాలా ఇబ్బందులు పడుతూ దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వం పట్టణ, గ్రామాల్లో ఒకటిన్నర సెంటు రూ. 1,80,000 గృహ నిర్మాణం కోసం ఇచ్చినవి ఎందుకు సరిపోలేదని? ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో, రెండు సెంట్లు గృహ నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ప్రభుత్వమే పక్క ఇల్లు కట్టించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొజ్జాడ యుగంధర్, సిపిఐ నాయకులు అరవింద్, సిపిఐ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సోంపేట : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన

హామీలను అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించడంపై కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) ఆధ్వర్యంలో సోంపేట తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నేతలు ఇచ్ఛాపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ సాలిన నారాయణమూర్తి, అరేలమ్మ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం దారుణమని అన్నారు. సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చి ఏడాది గడచినా వాటిని తుంగలో తొక్కడం పట్ల తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మహేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీలను వెంటనే నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

గంజాయితో పట్టుబడ్డ వ్యక్తి అరెస్ట్

- అర్బన్ సీఐ అంబటి విజయ్ కుమార్

విశాలాంధ-టెక్కలి: మండల పరిధిలోని ఒలియసాగరం గ్రామ సమీపంలో సమాచారం మేరకు పోలీసులు నిర్వహించిన తనిఖీలలో ఆది ఆంధ్ర వీధికి చెందిన చిట్టా ఎర్రయ్య (26) అనే వ్యక్తి గంజాయితో పట్టుబడినట్లు సోమవారం అర్బన్ సీఐ అంబటి విజయ్ కుమార్ తెలిపారు. అతని వద్ద నుంచి 620 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎర్రయ్య గంజాయిని తాను వినియోగిస్తూ, తన అవసరాలు కోసం టెక్కలి పరిసరాలలో అమ్మటానికి తీసుకు వచ్చినట్లు, ఈ క్రమంలో పోలీసులకు గంజాయితో పట్టుబడ్డాడని చెప్పారు. 2023లో ఎర్రయ్య ఒకసారి గంజాయితో పట్టుబడినట్లు సీఐ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఎర్రయ్య పై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలియజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే అందజేత

విశాలాంధ్ర-జలుమూరు: ఆర్థికంగా ఇబ్బందులను ఉన్నవారిని అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. సోమవారం మధ్యాహ్నం సారవకోట మండలం ధర్మలక్ష్మి పురం గ్రామానికి చెందిన నీలం మహేష్ కి కంటి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 1,15,500 ఆర్థిక సహాయాన్ని అందించిన చెక్కుని అందజేశారు. ఆయనతో పాటు హలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మేధాశక్తి పెంపొందించుకోవాలి

- శాఖ గ్రంథాలయ అధికారిని రూపవతి

విశాలాంధ్ర-టెక్కలి : పుస్తక పఠనంతో మేధాశక్తి మరింత పెంపొందించుకోవచ్చని శాఖా గ్రంథాలయ అధికారిని బి రూపవతి అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మండలంలోని శాఖా గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులకు, పాఠకులకు పుస్తక పఠనం తోపాటు ఆటల పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో మేధాశక్తి పెరుగుతుందని, ఏకాగ్రత వల్ల పిల్లలు వారి మనసు బాగా అన్వేషించడానికి, కొత్త ఆలోచనలతో ముందుకు రావడానికి సహాయ పడుతుందని అన్నారు. విద్యార్థుల జ్ఞాపక శక్తి కూడా పెరుగు తుందని, పలు అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు గ్రంథాలయ సహాయకులు అమ్మనమ్మ, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా ఉత్సాహంగా 15వ జిల్లాస్థాయి తైక్వాండో పోటీలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : క్రీడాకారులు గెలుపు ఓటిమిలతో పనిలేకుండా చక్కని దృడసంకల్పంతో ఆటలు ఆడాలని క్రీడలు శారీరిక మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని శ్రీకాకుళం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు పి.సుందరరావు అన్నారు. రాష్ట్ర స్థాయితైక్వాండో పోటీలు ఈ నెల 9 నుండి 11 వరకు మూడు రోజుల పాటు అనంతపురం జిల్లా తాడిపత్రి లో జరుగుతాయి. టైక్వాండో అసోసియేషన్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు జరిగాయి. ఈ పోటీలను ఒలింపిక్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు పెంకి సుందరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గడిచిన 17 ఏళ్లుగా తైక్వాండో ,ఉషూ క్రీడలకు చక్కని గుర్తింపు.. గౌరవాన్ని తెచ్చిన తైక్వాండో ప్రధాన కోచ్ కొమర భాస్కరరావు.. రెడ్డి శివకుమార్ లను ఆయన అభినందించారు.. రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్తున్న చిన్నారులకు ఆయన శుభాశీస్సులు అందించారు. సబ్ జూనియర్,క్యాడిట్, జూనియర్, సీనియర్, నాలుగు విభాగాల్లో తైక్వాండో పోటీలు జరిగాయి.. ఇందులో విజేతలుగా నిలిచే వారు రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరవుతారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ కో ఆర్డినేటర్ శాసపు జోగినాయుడు స్టార్ వాకర్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు బి వి రవిశంకర్ స్టార్ వనితా వాకర్స్ క్లబ్ ప్రతినిధి .. జి. లక్ష్మి, రిమ్స్ ఆస్పత్రి వైద్యులు పి. కిరణ్ కుమార్, కాశే సంజీవ్ వూషు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రెడ్డి శివకుమార్ సహాయ కోచ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో తైక్వాండో పోటీల్లో పలు అవార్డులు రివార్డులు పొందిన చాతుర్య ను అతిథులు అంతా అభినందించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు ప్రముఖ వైద్యులు గ్యాస్ట్రోంటలజీ గుండు గంగాధర్ మెడల్స్ ను బహుకరించారు.

ముగిసిన వేసవి క్రీడా శిబిరం

విశాలాంధ్ర-కవిటి: ప్రభుత్వ ఆదేశాలు మేరకు శాప్ సౌజన్యంతో జిల్లా క్రీడాభివృద్ధి ఆధ్వర్యంలో కవిటి మండలం బి.జి. పుట్టుగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించిన నెల రోజుల వేసవి క్రీడా శిబిరం నేటితో ముగిసిందని శిక్షకులు బల్లెడ రమేష్ అన్నారు. పాఠశాల హెచ్‌ఎం కె.వీరభద్రరావు క్రీడాకారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రపంచ యోగా దినోత్సవంను పురస్కరించుకుని శిక్షకులు రమేష్ విద్యార్థులచే సూర్యనమస్కారాలు, పలు ఆసనాలు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, జోత్స్న తదితరులు పాల్గొన్నారు.

ఫోటో: వేసవి క్రీడా శిబిరం: 02ఎస్‌కెఎల్ఎం16

రైల్వే సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర - కవిటి: ఇచ్ఛాపురం, సోంపేట, బారువ రైల్వేస్టేషన్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జెడ్ ఆర్ యు సి సి సభ్యులు శ్రీనివాసరావు రౌళ్లో అన్నారు. ఈ మేరకు సోమవారం భువనేశ్వర్లోని డిప్యూటి జనరల్ మేనేజర్ కె. కె. గండగ కి, వై.ఎన్.బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ ఇచ్ఛాపురం స్టేషన్లో యశ్వంత్పూర్ - పూరి- అహ్మదాబాద్ సమతా ఎక్స్ప్రెస్ నిలుపుదల గురించి, మందసలో విశాఖ ఎక్స్ప్రెస్ హాల్ట్, జాడుపూడి, బారువలో బరంపురం- విశాఖ హాల్ట్ గురించి, ఇచ్ఛాపురంలో నార్త్- సౌత్ వైపుల్లో రెండువ ప్లాటుఫాంపై నాలుగు రెస్ట్ షెడ్లు నిర్మానం, సోంపేట స్టేషన్లో నార్త్- సౌత్ రెండో ప్లాటుఫాంపై రెండు రెస్టెడ్లు నిర్మాణం చేయాలని కోరారు. దీనిపై ఆయా అధికారులు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదానంద రౌలో తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర వార్తకు స్పందించిన రోడ్డు భవనాల శాఖ అధికారులు

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం వడ్డిన వలస నుండి బుడితి వరకు గల ప్రధాన రహదారి పూర్తిగా అధ్వానంగా తయారయిందని మే 31న విశాలాంధ్రలో ప్రచురణ కావడం అధికారులు స్పందించారు. 2022లో సిడిఆర్ నుండి నిధులు మంజూరు అయ్యాయని రోడ్డు భవనాల శాఖ జిల్లా అధికారి ప్రకటించారు. 40 శాతం పనులు జరిగాయని బిల్లులు అనివార్యం కారణంతో గుత్తేదారులు వెనుకంజులో ఉన్నారని తెలిపారు. దీనిపై చర్చించి రోడ్డు ఏర్పాటుకు విచ్చేస్తామని అధికారులు తెలిపారు.

గెజిట్ పబ్లికేషన్

కంటయ్యపాలెం సాయి హర్షిత, అలియాస్ గంగారపు సాయి హర్షిత, ఎస్సీ స్ట్రీట్, కమలనాభపురం గ్రామం మసాబ్‌పేట పంచాయతీ, కోటబొమ్మాళి మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ నెంబర్: 7718920197

IN THE HONOURABLE COURT OF THE 1ST ADDITIONAL DISTRICT JUDGE AT SRIKAKULAM

E.P. No.33/2023 in A.A.No.451/2021

Between:
M/s.Shriram Transport Finance Company Ltd., Narasannapeta Branch, Rep.by its Power of Attorney Holder Sri. Bonu Venkata Ravi Sankar ....DHR

And:
1. SimmaGovindaRao
2. NaruGopi ....JDRs

To
1. Simma GovindaRao, S/o. Jagannadham, Hindu, aged 34 years, H.No.2-42A, Gatlapadu Village, Peddabammidi Post, Kotabommali Mandal, Srikakulam District.
2. NaruGopi, S/o. Appa Rao, Hindu, aged 38 years, GatlapaduVillage, Peddabammidi Post, KotabommaliMandal,Srikakulam District

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈదిగువ షెడ్యూల్ ఆస్తిని పైనెంబరు అవార్డు సొమ్ము రాబట్టే నిమిత్తము శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, నరసన్నపేట శాఖ వారు ఈ.పీ. అమలుపరచియున్నారు. పైకోర్టు వారు అమలు నిమిత్తం దిగువ షెడ్యూల్ గల ఆస్తిని వేలం వేయడానికి ఆర్డర్ వేసియున్నారు. కావున దిగువ గల షెడ్యూల్ ఆస్తినకు బహిరంగముగా వేలం వేయబడును. పై కోర్టులో తేది 16/06/2025 ఉ. 10:30 నిమిషాల నుండి సా. 5.00 గంటల మధ్యకాలంలో బహిరంగంగా వేలం వేయబడును. కావున ఆసక్తిగల ఆసాములు బహిరంగముగా వేలంలో పాల్గొనవచ్చునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY OF JDR-1

ITEMNo.1
District:-Srikakulam Sub-Division:-Srikakulam,
S.R.O.:-Narasannapeta, village:-Gottipalli
Mandal:-Narasannapeta NatureofProperty:-Vacantsite
PlotNo.328, SurveyNo.11/3
Total Extent:- 100 Sq.Yard with following boundaries:

Boundaries
EAST:- Vacant site of Plot No.327 of Talla Venkata Nageswara Rao
WEST:- Vacant site of Plot No.329 of Tankala Sankara Rao
SOUTH:- Lay Out Road
NORTH:-Vacant site of Plot No.301 of Kuddada Rama kumari

ITEMNo.2
District:- Srikakulam Sub- Division:- Srikakulam,
S.R.O.:- Narasannapeta, village:- Vandrada
Mandal:- Kotabommali Nature of Property :- Vacant site
Survey No. 85/4A Total Extent:- 823.3 Sq Yard with following boundaries:

Boundaries
EAST:- Z.PRoad
WEST:- WaterCanal
SOUTH:-Road
NORTH:- Site of Simma Ramakrishna

Sakalabhaktula Sai Kishore
Advocate,
SRIKAKULAM - 532 001,
Cell No.: 9966493508

చంద్రబాబు రాజకీయం వెన్నుపోటుతో ఆరంభం

– ధర్మాన కృష్ణదాస్

- రానున్నది వై ఎస్ ఆర్ ప్రభుత్వమే
- పార్టీ పరిశీలకులు ఎమ్మెల్సీ కంభా రవిబాబు
- వెన్నుపోటు దినం విజయవంతం కు పిలుపు

విశాలాంధ్ర-ఆమదాలవలస: చంద్రబాబు నాయుడు రాజకీయమంతా వెన్నుపోటు తోనే ఆరంభమైందని వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. సోమవారం ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ చింతాడ రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాలుగవ తేదీన నిర్వహించే వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలను వంచించి ఇచ్చిన హామీలు నెరవేర్చక వెన్నుపోటు పొడిచి అధికారం పొందిన బాబు మామను కూడా వెన్నుపోటు పొడిచి అధి కారం చేజిక్కించుకున్నందున ఆ రోజున వెన్నుపోటు దినంగా (జూన్ 4 వెన్నుపోటు దినం) వైఎస్ఆర్ సీపీ జరుపుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని కొంత మంది పెద్దలు కూడా పెద్ద మనసు తో ఆలోచించాలి అలిగిపోవటం అన్నది సరియింది కాదు అని స్పష్టం చేశారు. పార్టీలో తమ్మినేని సీతారాం కు స్పీకర్ పదవి ఇచ్చి గౌరవించారు. ఇప్పుడు కూడా పార్లమెంటరీ పార్టీ ఇన్చార్జీ బాధ్యతలు ఇచ్చి గౌరవించారు అని చెప్పారు. విద్యావంతుడు యువకుడు డాక్టర్ చింతాడ రవికి నియోజకవర్గ బాధ్యతలు జగన్మోహన్ రెడ్డి కట్ట బెట్టారని అందుకు తమ్మినేని సీతారాం కూడా రవిని ఆశీర్వదించాల్సిన అవసరం ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారం ఉన్న లేకున్నా సింహమేనని గు ర్తు చేశారు. రానున్నది వైఎస్ఆర్ సీపీ పార్టీ అయింది అని అప్పుడు చిన్న చిన్న సమస్యలు సమసి పోతా యని అన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చిన నాయకుడు జగ న్మోహన్ రెడ్డి అని గుర్తు చేశారు. ఇప్పుడు విద్యార్థులు రైతుల పరిస్థితి ఎలాగుందో ప్రజలకు అర్థమవుతుం దని అన్నారు. ప్రజలు విజ్ఞులని చంద్రబాబు చేస్తున్న దురాగతాలని కంట కనిపెడుతున్నారని తెలిపారు. చంద్రబాబు రాజకీయ మే వెన్ను పోటుతో ప్రారంభం అయింది అలాగే ప్రజలను కూడా మోసపూరితం చేసి అదే వెన్నుపోటు రాష్ట్ర ప్రజానీకానికి కూడా వెన్ను పోటు పొడిచారు అని పార్టీ పరిశీలకులు ఎమ్మెల్సీ కంభా రవిబాబు అన్నారు. ప్రజలను మభ్యపెట్టి మోసం, అబద్దాలతో ప్రభుత్వాన్ని చేజిక్కించుకొని ఇప్పుడు వెన్నుపోటు పొడుస్తున్నారు అని దుయ్య బట్టారు. అమరావతి నిర్మాణానికి 36, 37 వేల కోట్లు రూపాయలు ప్రపంచ బ్యాంకు నుంచి అప్పుతేవడం అంటే ప్రజానీకం పై భారం మోపడమేనని స్పష్టం చేశారు. 6 గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజలను అప్పుల్లో ముంచేస్తున్నారు అని విమర్శించారు. అందుకే జగన్మోహన్ రెడ్డి ప్రజలను చైతన్యం చేయ మని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినంగా పార్టీ ప్రకటించిందని దానికి ప్రజలంతా మద్దతు పలకాలని కోరారు. చంద్ర బాబు మేనిఫెస్టో ఫ్రింట్ కాపీలు తీసి ప్రజలకు పంచి మోసాలను తెలియజేయన్నున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసారు అని నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ చింతాడ రవికుమార్ తెలిపారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ముఖ్యంగా పేదలకు అందించే విద్య ను దూరం చేసారు అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం కేసులతో వేధిస్తుందని ఆవేదన చెందారు. రానున్న కాలంలో పార్టీ లో కార్య కర్తే ప్రధాన భూమిక గా 2.0 పరిపాలన జరగబోతుందని వివరించారు. వై ఎస్ ఆర్ పార్టీ కార్యకర్తకు పని చేసే పాముకు పాలు పోసినట్లే అనడం రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి అనడం సరైనదేనా ప్రజలు ఆలోచించాలి అని చంద్రబాబు మాటలను గుర్తు చేశారు. చేయి చేయి కలిపి 4 వతేదీన వెన్ను పోటు ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముందుగా వెన్ను పోటు దినం గోడ ప్రతిని ఆవిష్కరించారు. అన్ని మండలాల పార్టీ ప్రతినిధులు సర్పంచులు ఎంపీటీ సీలు వివిధ పార్టీ సంస్థ గత సభ్యులు హాజరయ్యారు.

జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు
- వినతులు ఇచ్చేందుకు భారీగా తరలివచ్చిన ప్రజలు

విశాలాంధ్ర-నందిగాం/కోటబొమ్మాళి: పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్ లో సోమవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చిన వినతులను స్వయంగా పరిశీలించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫోన్ లో మాట్లాడి ఆదేశించారు.

పోటెత్తిన అభిమాన సంద్రం

కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్ లో నిర్వహించిన ప్రజా దర్బార్ కు జిల్లా నలమూల నుంచి ప్రజలు రాకతో కార్యాలయం సందడి వాతావరణం సంతరించుకుంది. ప్రధానంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించమని పెద్ద ఎత్తున వినతులు అందాయి..నాలుగు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి నాలుగు మండలాల అధికారులు హాజరైయ్యారు. ఈ విధానం నిర్వహించడం వలన ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. వచ్చి వినతులు అక్కడే పరిష్కారం అయ్యేవిధంగా ఫలితాలు ఉన్నాయని ప్రజలు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్, రెవెన్యూ, రహదారులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అసిస్టెంట్లుగా బాగా పనిచేసుకోవాలి : అచ్చెన్న

విశాలాంధ్ర-నందిగాం/కోటబొమ్మాళి: అసిస్టెంట్ గా బాగా పని చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఉద్బోధించారు. టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ఫీల్డ్ అసిస్టెంట్స్ (జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు) నియామక పత్రాలు మంత్రి చేతులు మీదుగా అందజేశారు. టెక్కలి నియోజకవర్గం, నందిగాం మండలం కొండిరామయవలస, కాపుతెంబూరు, వల్లభరాయుడుపేట, టెక్కలి మండలం పాత నౌపాడ, శాసనం పంచాయితీ ల వారికి ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం అధికారులు టిడిపి నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం వెంటనే అమలు చేయాలి

విశాలాంధ్ర-కొత్తూరు: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని, (సిఐటియు) భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కన్వీనర్ పసన రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం. మండలం కల్లెమ్మ పంచాయితీ ఆర్%ఆర్ కాలనీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, పెండింగ్ క్లెయిములు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రంలో 30 లక్షల మంది ఉన్న నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పెండింగ్ క్లెయిమ్స్ పరిష్కరిస్తామని ఎన్నికలలో టిడిపి కూటమి హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి 12 నెలలు అవుతున్నా బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించని, గతంలో శాంక్షన్ చేసిన పెండింగ్ లో ఉన్న క్లెయిమ్ లకు వెంటనే నిధులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు ఈసమావేశంలో కార్మిక సంఘం నాయకులు..శ్రీను.ఆదినారాయణ.రమణ.రాము.తదితరులు పాల్గొన్నారు.

కూటమి మోసాలను ఎండగట్టేందుకే వెన్నుపోటు దినం

విశాలాంధ్ర-ఆమదాలవలస: మోసపూరిత మాటలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు అన్నారు. ఆమదాలవలస లో తన కార్యాలయం వద్ద విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్సార్ సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు 4 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఏదాది గడుస్తున్నా ఇప్పటివరకు నెరవేర్చపోవడం కూటమి అసమర్థ పాలనను నిదర్శనమని తెలిపారు. ప్రజలకు చేస్తున్న మోసాలను ప్రశ్నించేందుకు ఆమదాలవలస లో ఈ నెల 4 వ తేదీన నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమానికి పార్టీ కార్యకర్తల లు, అభిమానులు, అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : మున్సిపల్ కమీషనర్ ప్రసాద్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, ప్రతీ ఇంటికీ యోగాంధ్ర ప్రాముఖ్యత తెలియాలని శ్రీకాకుళం మున్సిపల్ కమీషనర్ ప్రసాద్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రతీ ఇంటికి యోగాంధ్ర గోడ పత్రికను విడుదల చేసి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు పిలుపు మేరకు, ప్రతీ ఇంట్లో యోగా తప్పనిసరని, వాటి ప్రాముఖ్యతను తెలియజేయడమే ముఖ్య ఉద్దేశ్యంగా, స్థానిక కిమ్స్ వైద్యశాల ప్రముఖ వైద్యుల సోమేశ్వర రావు, వారి బృందం అందించిన సహకారంతో గోడపత్రికను విడుదలచేశామని, యోగాంధ్ర యోగా శిక్షణ తరగతులు ప్రతి రోజూ ఉదయం 6:30 నుండి 7:30 వరకు 80 అడుగుల రోడ్డులో కొనసాగుతాయన్నారు. యోగా శిక్షణలో పాల్గొనడానికి అందరూ ఆహ్వానితులేనన్నారు. యోగాంధ్రను జిల్లాలో ప్రతీ ఇంటికీ చేరవేస్తామని, ఇందుకు సహకారమందించిన కిమ్స్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలన్నారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ వైద్యశాల బృందం, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటార్ నటుకుల. మోహన్ పాల్గొన్నారు.

వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరించిన యువనేత కృష్ణ చైతన్య

విశాలాంధ్ర- జలుమూరు: మండ లం కొమనాపల్లి జంక్షన్లో సోమ వారం సాయంత్రం వెన్ను పోటు దినం పోస్టర్ ని యువ నాయకులు పోలాకి జడ్పిటిసి ధర్మాన కృష్ణ చైతన్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలోకి వచ్చి ఏడాదిలో ప్రజలకు చేసింది ఏమీ లేదని మాయమాటలతో ప్రజలకు నమ్మించి అధికారంలో కూర్చున్న చంద్రబాబు పరిస్థితి అందరికీ అర్థమైందని యువ నాయకులు కృష్ణ చైతన్య అన్నారు. ముందుగా దివంగత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కృష్ణ చైతన్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాటు మండల అధ్యక్షులు వాన గోపి, మండల పార్టీ అధ్యక్షులుకనుసు సీతారాం, ఏఎంసి మాజీ చైర్మన్ మెజ్జాడ శ్యామలరావు, ధర్మాన జగన్, బుక్క లక్ష్మణరావు, పలువురు నేతలు పాల్గొన్నారు.

విద్యుత్ మృతుల కుటుంబాలను ఆదుకోండి

విశాలాంధ్ర-సోంపేట: కంచిలి మండలం తలతం పర పంచాయితీ నిర్మ్ఎవ్కట్టగ గ్రామంలో కొద్ది రోజుల క్రితం విద్యుత్‌షాక్ తో ఇద్దరు చిన్నా రులతో పాటు ఓ యువకుడు మృతి చెందిన విషయం తెల్సిందే. విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో జరిగిన ఈ ఘోర ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మరణించడంతో ఆ కుటుంబాలకు తీవ్ర ఆవేదను గురయ్యాయని ఆ కుటుంబాలకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి సోమవారం విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ డైరెక్టర్ టి.వి.సూర్యప్రకాష్‌కు వినతిపత్రం అందించి విజ్ఞప్తి చేశారు. దర్యాప్తు జరిపి ఎక్స్‌గ్రేషియా అందించేందుకు కృషి చేస్తామని అన్నారు.

వెన్నుపోటు దినోత్సవంపై పోస్టర్ విడుదల

విశాలాంధ్ర-సోంపేట: జూన్ 4న వైసీపీ నిర్వహించనున్న వెన్నుపోటు దినోత్సవంపై సోమవారం ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు సోంపేటలో పోస్టర్ విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అనేక హామీలతో ప్రజలకు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని, ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వైసీపీ ఆధ్వర్యంలో 4వ తేదీన నిర్వహించనున్న వెన్నుపోటు దినోత్సవంలో వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ శిలగాన భాస్కరరావు, ఎంపీటీసీలు పిస్పెంటి రేఖారావు, బొమ్మిడి ధర్మరాజు, సర్పంచ్ దక్కత పద్మావతి, పొందూరు సిరయయ్య, తోట ఢిల్లీరావు, పాతిన నాని, జక్కం రమేష్, తేజా పట్నాయక్, తెల్లి వైకుంఠరావు పాల్గొన్నారు.

ఖరీఫ్‌లో ముందస్తు ప్రణాళికలతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: కృషి విజ్ఞాన కేంద్రం ఆమదాలవలస, వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ ఖరీఫ్ సన్నద్ధతపై కార్యక్రమం సరుబుజ్జిలి మండలం రొట్టవలస గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతులకు అందజేసే సేవలను సాంకేతిక పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త జ్యోతిలను మాట్లాడుతూ రైతులు విత్తనాలు ఎరువులు నేలసారం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ఖరీఫ్ సాగుకులానికి సన్నద్ధమవ్వాలని తెలిపారు. విశ్వవిద్యాలయం ద్వారా అందిస్తున్న రకాలను రైతులు ఎంచుకోవడం మంచిదని ఇతర పంటలను కూడా మంచి యాజమాన్య విధానాల ద్వారా సాగుచేపడితే లాభాలను ఆశించవచ్చని తెలిపారు. కేవికే శాస్త్రవేత్త మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన పశుగ్రాసల సాగు, పశుపోషన, కోళ్ల పెంపకం, చేపల పెంపకం కూరగాయల సాగువలన రైతుకు అధనపు ఆదాయం చేకూరుతుందని తెలిపారు. వాణిజ్య వ్యవసాయ పరిశోధన స్థానం రాజమండ్రి శాస్త్రవేత్త డా. శైలజ పంటలలో సమగ్ర యాజమాన్య విధానాలు మరియు వ్యవసాయ పరిశోధన విధానాలను వివరించారు. లింగాకార్షక బుట్టల ప్రాముఖ్యత, బీడ పీడల నివారణ చర్యలు వివరించారు. వరి లో ఆశించే బీడ పీడల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ పెద్దలు, టి రాజారావు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను రైతులు అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి బి. పద్మ నాభం, ఏఈఓ రాము, సహాయకులు భగవత్ మండల వ్యవసాయ అనుబంధ రంగాలు సహాయకులు పాల్గొన్నారు.

50 ఏళ్ల ప్రహరీగోడ కూల్చివేత..!

విశాలాంధ్ర-పలాస: శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో భూముల రేటులు కూడా అంతే వేగంగా పెరగడంతో ఈ ప్రాంతంలో రోజు రోజుకు భూ తగాదాలు ఎక్కువవుతున్నాయి. కాశీబుగ్గ పోలీసుస్టేషన్ లో ప్రతి రోజు భూ తగాదాల ఫిర్యాదులే ఎక్కువుగా అందుతుండడంతో పోలీసులు మరో కేసు వైపు దృష్టి పెట్టకుండా తలలు పట్టుకుంటున్నారు. సివిల్ కేసులు వ్యవహారంలో స్థానిక పోలీసులు తలదూర్చకుండా రెవిన్యూ శాఖపై భారం వేస్తున్నారు. ఇలాంటి భూ తగాదా ఫిర్యాదు ఆదివారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ కు రావడంతో నిజానిజాలు కోసం రెవిన్యూ శాఖను ఆశ్రయించినట్లు సమాచారం. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ వరిధి కాశీబుగ్గ డిగ్రీ కళాశాల రోడ్డు హీరో షోరూం ఎదురుగా గత 50ఏళ్ల క్రితం నిర్మించిన ప్రహరీగోడను మదన్ మోహన్ పండా అనే వ్యక్తి కూల్చేశారని తాతాను మన్మధరావు కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 1974-76లో కాశీబుగ్గ బ్రాహ్మణవీధికి చెందిన త్రినాద్ పండా వద్ద తన తాతయ్య తాతాను శ్రీరాములు 82 అడుగులు స్థలాన్ని కొనుగోలు చేశారు. ఆయన మృతి చెందిన తరువాత వారసత్వ ఆస్తిగా ఆ స్థలం తనకు సంక్రమించిందని మన్మధరావు తెలిపారు. ఆ స్థలం చుట్టూ 50 ఏళ్ల క్రితం ప్రహరీగోడను నిర్మించుకున్నారు. కాగా త్రినాద్ పండా సోదరుడు గణేష్ పండా కుమారుడైన మదన్ మోహన్ పండా 50 ఏళ్ల తరువాత తమ తాత ప్రహరీగోడ స్థలంను 82 అడుగులు అమ్మలేదని, కేవలం 75 అడుగులు మాత్రమే అమ్మకాలు చేశారని పండా పేర్కొంటున్నారు. ప్రహరీ అటు వైపే స్థలాన్ని అమ్మకం చేశారని, ప్రహరీగోడ ఉన్న స్థలం తమకు చెందుతుందని ఏడుపు తగాదా పడుతూ వచ్చారు. అయితే తగాదాలకు వినిపోయిన మన్మధరావు తనకు ఉన్న దస్త్రాలతో 2008లో కోర్టులో వాజ్యం వేశారు. 2018లో రహదారి, ప్రహరీగోడ స్థలం తనకే చెందుతుందని కోర్టు తుది తీర్పు ఇచ్చినట్లు మన్మధరావు విలేకరులకు తెలిపారు. అయితే 2010లో మదన్ మోహన పండా ప్రహరీగోడ నిర్మించిన స్థలం తనకు చెందుతుందని కోర్టులో ఆయన కూడా వాజ్యం వేశారు. అయితే ఈ కేసును కోర్టు డ్రాప్ పుచ్చినట్లు మన్మధరావు తెలిపారు. ఇదిలా ఉండగా ఆదివారం సరస్వతి పురస్కారాలకు కుటుంబంతో మన్మధరావు వెళ్లిన సమయంలో మదన్ మోహన్ పండా ప్రహరీ గోడను, నేల బావిని కూల్చివేయడం, బోరును నాశనం చేసిన సమాచారం తెలుసుకున్న మన్మధరావు న్యాయం కోసం ఆన్ లైన్ ద్వారా కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అచ్చెన్న

విశాలాంధ్ర-సంతబొమ్మాళి/కోటబొమ్మాళి: కోటబొమ్మాళి మండలం సీనియర్ టీడీపీ నాయకులు వెలమల కామేశ్వరరావు మాతృమూర్తి, మాజీ ఎంపీపీ వెలమల విజయలక్ష్మి అత్త, సరియాపల్లి పంచాయితీ మాజీ సర్పంచ్ వెలమల అన్నపూర్ణమ్మ కుటుంబాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు సోమవారం పరామర్శించారు. ఇటీవల ఆమె మృతి చెందారు. మాజీ సర్పంచ్ అన్నపూర్ణమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఆ కుటుంబానికి ఓదార్పు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. మంత్రితోపాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

సారవకోట గ్రంథాలయంలో వేసవి ప్రత్యేక శిక్షణ

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రంలో సారవకోట బాపూజీ స్మారక గ్రంథాలయంలో సోమవారం ఘనంగా వేసవి ప్రత్యేక శిక్షణ తరగతులు జరిగాయి సుమారు 20 రోజులుగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిని డి సాయమ్మ తెలిపారు. సోమవారం 17మందికి విజ్ఞానంపై విద్యా ధ్యానంపై పలు విషయాలు వివరించారు. ప్రజలు సహకారంతో కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. ఆమెతో పాటు సహాయ అధికారి ఆర్ రామకృష్ణ స్థానికులు విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాపారులు రోడ్లపై చెత్త వేస్తే అపరాధుసుం తప్పదు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: వ్యాపారులు రోడ్లపై చెత్త వేస్తే పంచాయితీవరంగా అపరాధ రుసుం చెల్లించాల్సి వస్తుందని ఈఓపీఆర్డీ పద్మజ, మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు, స్థానిక పంచాయితీ కార్యదర్శి దుంపల శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా సంతబొమ్మాళి లో సోమవారం సాయంత్రం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు ప్లాస్టిక్ వ్యర్థాలను నిరోధించాలని, తడి చెత్త పొడి చెత్త పంచాయితీ సమకూర్చిన డస్ట్ బిన్లలో వేయాలన్నారు. మండలంలో కల అన్ని పంచాయితీల కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించారు.

ఏడు రోజులపాటు శ్రీముఖ లింగేశ్వరుని కళ్యాణ మహోత్సవాలు

విశాలాంధ్ర-జలుమూరు: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో కొలువై ఉన్న శ్రీమధుకేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవములు ఈనెల 5 గురువారం నుండి 11వ వరకు జరుగుతాయని ఆలయ కార్య నిర్వహణాధికారి ప్రభాకర్ రావు తెలిపారు. ఐదో తారీఖున ధ్వజారోహణం, ఆరు రాత్రి కళ్యాణ మహోత్సవం, ఏడున అన్నసంతర్పణ ప్రసాద కార్యక్రమం, 11న చక్ర తీర్థ స్నానం జరుగుతాయని కార్యనిర్వహణ అధికారి తెలిపారు. స్థానికులతోపాటు అనేక ప్రాంతాల ప్రజలు ఒక్కొక్క రోజు కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఏడు రోజులపాటు ఏడు కార్యక్రమాలు అద్భుతంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు ప్రభాకర్‌రావు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస: పలాస నియోజక వర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారిస్తున్నామని, తమ సమస్యలను (గ్రీవెన్స్) లో పిర్యాదు చేసిన తక్షణమే పరిష్కారంచేస్తే కృషిచేస్తామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.సోమవారం పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే గౌతు శిరీష గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి కోసం నిత్యం కృషి చేస్తున్నామని చెప్పారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాకముందే వంశధార శివారు భూములకు అందించామని చెప్పారు. ఇప్పటికే వంశధార కాలువలు, చెరువులు, గెడ్డలు, గుంటలో నీరు పుష్కలంగా నిల్వ ఉందన్నారు. ఖరీఫ్ ప్రారంభం నుంచి చివరి వరకు వంశధార నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో తాగునీటి సమస్య పరిష్కారం చేయడం జరిగిందని, ప్రతీ వార్డులో కొళాయిల ద్వారా నీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఇలా నియోజకవర్గంలో దీర్ఘ కాలిక సమస్యల పై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. గ్రీవెన్స్ లో పలు సమస్యలపై 15 వినతి పత్రాలు వచ్చాయని ఆమె తెలిపారు.

అలుదులో వెన్నుపోటు పోస్టర్ ఆవిష్కరించిన కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-జలుమూరు: అలుదు గ్రామంలో సోమవారం మధ్యాహ్నం మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు వీరులు కృష్ణ ఆధ్వర్యంలో వెన్నుపోటు పోస్టర్ ను నియోజకవర్గ యువ నాయకులు పోలాకి జడ్పిటిసి ధర్మాన కృష్ణ చైతన్య ఆవిష్కరించారు. ఏడాది టిడిపి పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని కృష్ణ చైతన్య అన్నారు. ఆయనతోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు గుణుపూరు రామారావు, నక్క సూర్యనారాయణ, యాళ్ల శ్యామల రావు, బాడనకృష్ణ, వల్లి కృష్ణారావు, చెంచల సింహాచలం, దండాసి అభిమానులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల పక్షపాతి

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస: రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల పక్షపాతి అని, సీఎం సహాయ నిధి చెక్కులు.. కష్టాలలో వున్న ప్రజలను ఆదుకోవడంలో కూటమి యొక్క నిబద్ధతకు నిదర్శనమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. సోమవారం పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 14 మందికి 8 లక్షల 71 వేల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ మెరుగైన వైద్య అవసరాలకు పేదరికం అడ్డు కాకూడదన్న ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సహాయ నిధుల ద్వారా వేలాది కుటుంబాలను ఆదుకుంటున్నారన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అన్నారు. అనారోగ్య బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొంది కష్టాల్లో వున్న కుటుంబాలకు సిఎంఆర్‌ఎఫ్ సహాయం కొండంత అండ నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పలాస నియోజకవర్గంలో ఇప్పటి వరకు మొత్తం 14 మందికి గాను 8 లక్షల 71 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు యిచ్చి ఆదుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల మరియు మున్సిపాలిటీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఖరీఫ్ ముందస్తు ప్రణాళికతో అధిక దిగుబడులు

రైతులతో ముఖాముఖి నిర్వహించిన శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఖరీఫ్ వంటసాగు ముందస్తు ప్రణాళికలతో అధిక దిగుబడులు సాధించవచ్చు అని రాగోలు వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఉదయ బాబు, హేమలతలు అన్నారు. సర్పంచ్ ఎన్ని రామచంద్ర రావు అధ్యక్షతన కత్యాచార్యుల పేట సచివాలయం లో రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విక సిత్ కృషి సంకల్ప అభియాన్ ఖరీఫ్ సన్నద్ధతపై రైతు ల అభిప్రాయాలు సేకరించి నేలకు అనువైన రకాల వాడకాన్ని వివరించారు. రైతులు విత్తనాలు ఎరువుల వాడకం నేల సారాన్ని బట్టి ఉండాలన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం ఇంచార్జియాసిన్ సచివాలయం సిబ్బంది వెదుళ్ళవలస, హనుమంతుపురం, కత్యాచార్య లపేట గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ ఫిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో 51 వినతులు స్వీకరణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ఫిర్యాదుల స్వీకరణ పరిష్కార వేదిక కార్యక్రమంలో (పిజిఆర్ఎస్) స్వీకరించిన ఫిర్యాదులు పరిష్కారానికి శ్రద్ధ వహించి ఆయా ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి, చట్ట ప్రకారం పరిష్కార చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను అదనపు ఎస్పీ కె.వి.రమణ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార కార్యక్రమంలో అదనపు ఎస్పీ 51 మంది, ఫిర్యాదు దారులు నుంచి వినతులు స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీస్ అధికారులకు తక్షణమే జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులకు తెలియపరిచి చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. వృద్ధులు, వికలాంగుల అర్జీదారుల వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేయకుండా తీసుకున్న చర్యలను నిర్దిష్ట సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని అదనపు ఎస్పీ కెవి రమణ అధికారులను ఆదేశించారు.

4న వెన్నుపోటు దినం

పోస్టర్‌ను రిలీజ్ చేసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-హిరమండలం: మాజీ సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వైఎస్సార్సీపీ క్రమశిక్షణ కమిటీ మెంబర్ పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపు మేరకు సోమవారం హిరమండలంలోని వై ఎస్ ఆర్ విగ్రహం వద్ద వెన్నుపోటు దినం పోస్టర్‌ను వైసీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం ఉంటుందని ప్రతీ మండల, నియోజకవర్గం, జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమం ఉంటుందని కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడంతో వెన్నుపోటు దినంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కొనియాడారు ఈకార్యక్రమంలో మండలవైసీపీ అధ్యక్షులు ధర్మాన రామకృష్ణ, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి అందవరపు వెంకట్ సురేష్, మాజీ జడ్పీటీసీ పెనక గోపిబాబు, పలువురు జిల్లా స్థాయి నాయకులు మరియు నామినేటెడ్ సభ్యులు లోలుగు లక్ష్మణరావు, ఉప సర్పంచ్ వి.బాలరాజు, నక్క ఆనందరావు, మీసాల రామారావు, పి.అప్పలనాయుడు, వి సింహాచలం, పి ఆనంద్ రావు, తదితరులు పాల్గొన్నారు.